జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | సోమవారం 5 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 336 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

# బలోపేతం దిశగా బీజేపీ!



### రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సల్‌కు బాధ్యతలు
### వ్యూహరచనను అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం
### నేడు బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం
### ఎమ్మెల్సీ ఎన్నికలు, సేవా సంకల్ప్, పార్టీ సంస్థాగత విషయాలపై దృష్టి

హైదరాబాద్:

రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలతోపాటు రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ సంస్థాగతంగా మరింత పటిష్టం కావాల్సిన అవసరాన్ని గుర్తించిన అధిష్టానం.. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా సునీల్‌బన్సల్‌కు ఆ బాధ్యతలు అప్పగించింది. సహ ఇన్‌చార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖాశర్మను నియమించింది. వీరు వచ్చిరాగానే తమ వ్యూహరచనను అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో పడ్డారు. వారితోపాటు సంస్థాగత కార్యదర్శి మధుకర్, సంయుక్త కార్యదర్శి దశరథ్ కూడా రంగంలోకి దిగనున్నట్టు సమాచారం. రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించే బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగే ఈ మీటింగ్‌లో మధుకర్, దశరథ్, అభయ్‌పాటిల్ ఉంటారు. బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లతో సమావేశమవుతారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, సేవా సంకల్ప్ అభియాన్, పార్టీ సంస్థాగత, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో బీజేపీ బలాన్ని పెంచేలా ఈ సమావేశంలో కార్యాచరణ రూపొందించనున్నట్టు సమాచారం. వచ్చే ఏడాది ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్లగొండ, ఉమ్మడి రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రెండు స్థానాలను కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారు. పట్టభద్ర ఓటర్ల నమోదు నుంచి ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల వారీగా పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేయడం వరకు సమగ్ర కార్యాచరణ రూపొందించే అవకాశముంది.

---

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
### నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




**కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యం లో కమిటీ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ




**ఉప్పల్,అక్టోబర్ 4, ప్రజా జ్యోతి :** జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అంది స్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్ప ల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి ల ఆధ్వర్యం లో గ్రూప్ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథి గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ఈ సందర్భం గా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సాయంతో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్

---

# నేర నియంత్రణ, పటిష్ట నిఘా ఏర్పాటులో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయి



### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ విజయదుర్గా కాలనీ (జీపీఆర్) లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయవచ్చని, కాలనీలోకి వచ్చి వెళ్లే రహదారులను గుర్తించి సీసీ కెమెరా ఏర్పాటు ద్వారా సేఫ్ అండ్ స్మార్ట్ కాలనీగా విజయదుర్గ కాలనీ నిలుస్తుంది అన్నారు.వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలీసులతో కలిసి స్ట్రాటజిక్ పాయింట్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీ రక్షణ మరింత బలపడుతుందన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






**కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్ పల్లి, అక్టోబర్ 4.(ప్రజా జ్యోతి):** జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో డా. ఎస్.ఎం. రాజేశ్వర్ రావు ప్యానెల్‌కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యం లో కమిటీ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ

## ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ఉప్పల్ ఎమ్మెల్యే చేతుల మీదు గా మీడియా సభ్యులకు అందజేత







**ఉప్పల్,అక్టోబర్ 4, ప్రజా జ్యోతి :** జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అంది స్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి ల ఆధ్వర్యం లో గ్రూప్ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిధి గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ఈ సందర్భం గా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సాయంతో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారి సంక్షేమం, భద్రత కు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో గుడి మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,నేర్ధం భాస్కర్ గౌడ్, నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి తిరుమలేష్, కొంపల్లి రవీందర్,పల్లె రాజకుమార్ గౌడ్,గడ్డం పాపి రెడ్డి,పిట్టల నరేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్,ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహా రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా సెక్రటరీ సీసా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ బోడ ప్రవీణ్, ఇడపాక సురేష్, ప్రశాంత్ కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు

కోడిచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ఎన్నిక

ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి

పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కొడిచెర్ల గ్రామ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని,కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని వారు కోరారు. నిత్య కృషీవలుడు,అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి షాద్నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిన మార్గంలో నడుద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల వార్డ్ సభ్యులు నవీన్,రాఘవేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చందు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంతల మోహన్ రెడ్డి,కిట్టు రెడ్డి,పవన్ చారి,శ్రీకాంత్ యాదవ్,మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి,రఘు, తీగాపూర్ ఉపసర్పంచ్ రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీని తొలగించాలి.. ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

**ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాటాలను ఉధృతం చేయాలి: యంసిపిఐ(యు)**




**మేడ్చల్ జిల్లా అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )** ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తక్షణమే తొలగించాలని, వివక్షపూరితంగా చేపడుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను బేషరతుగా నిలిపివేయాలని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాలకు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని ప్రజలను సమీకరించాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రంలోని అలువా నగరంలో అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ఈకే మురళి అధ్యక్షతన యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, పార్టీ నిర్మాణం, ప్రజా సమస్యలపై జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై కేంద్ర కమిటీ విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకుంది. అనంతరం ఆ నిర్ణయాలను అశోక్ ఓంకార్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజా పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని కేంద్ర కమిటీ పేర్కొంది. ఈ ఉద్యమాలకు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరిగే ప్రతి పోరాటంలో యంసిపిఐ(యు) శ్రేణులు భాగస్వాములు కావాలని సూచించింది. ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య, ఓటు హక్కు పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ప్రజలకు కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అణచివేతకు పాల్పడుతోందని అశోక్ ఓంకార్ ఆరోపించారు. నిరసన కార్యక్రమాలకు అనుమతులు నిరాకరించడం, ఆందోళనకారులపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఇటువంటి చర్యలు భారత ప్రజాస్వామ్య గణతంత్ర వ్యవస్థ, సార్వభౌమత్వాన్ని బలహీనపరిచేలా ఉన్నాయని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బూటకపు ప్రహసనంగా మార్చారని ఆయన ఆరోపించారు. పార్లమెంటు ఉభయ సభలను ఒక పద్ధతి ప్రకారం దారి తప్పిస్తున్నారని, కీలకమైన అంశాలపై చర్చలు జరిగే సమయంలో ప్రధానమంత్రి, హోంమంత్రి సహా కీలక మంత్రులు సభకు గైర్హాజరు కావడం ద్వారా జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడం, ఫిరాయింపులను ప్రోత్సహించడం, రాజకీయ పార్టీలను చీల్చేందుకు ప్రయత్నించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మూలస్తంభాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఎన్నికల వ్యవస్థపై, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని కేంద్ర కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కాగితపు బ్యాలెట్లను తిరిగి ప్రవేశపెట్టాలనే డిమాండ్ పెరుగుతోందని తెలిపింది. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై కూడా కేంద్ర కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలి పట్ల విమర్శలు చేస్తూ, ఎన్నికల వ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికతను కాపాడాల్సిన అవసరం ఉందని అశోక్ ఓంకార్ అన్నారు. ఎన్నికల కమిషన్‌లోని ఇతర కమిషనర్లు సైతం కొన్ని అంశాలపై బహిరంగంగా అసమ్మతి వ్యక్తం చేయడం సంస్థాగత సమస్యల తీవ్రతను తెలియజేస్తోందని కేంద్ర కమిటీ అభిప్రాయపడింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షకుడిగా ఉండాల్సిన ఎన్నికల సంస్థపైనే ప్రజల్లో అనుమానాలు ఏర్పడే పరిస్థితి రావడం ఆందోళనకరమని పేర్కొంది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత, రాజ్యాంగబద్ధతను కాపాడాలని డిమాండ్ చేసింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం విస్తృత ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని అశోక్ ఓంకార్ అన్నారు. వర్గ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతికంగా అణచివేతకు గురవుతున్న ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రత్యామ్నాయ ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ పలు కీలక డిమాండ్లను ఆమోదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తక్షణమే తొలగించాలని, వివక్షపూరిత ఎస్ఐఆర్ ప్రక్రియను బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేసింది. సవరణ ప్రక్రియలో ఏకపక్షంగా తొలగించబడిన చట్టబద్ధమైన ఓటర్లందరినీ తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని కోరింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేసి, ఎన్నికల కమిషనర్ల నియామకానికి స్వతంత్ర నియామక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. అన్ని ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగాన్ని రద్దు చేసి, తక్షణమే కాగితపు బ్యాలెట్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర కమిటీ తీర్మానించింది. శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ప్రజలపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించింది. ప్రజల డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ప్రజా ఆందోళనలను నిరాటంకంగా కొనసాగిస్తామని కేంద్ర కమిటీ పునరుద్ఘాటించింది. ఈ సమావేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, పోలిట్‌బ్యూరో సభ్యుడు గాదగోని రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, పోలిట్‌బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం, పోలిట్‌బ్యూరో సభ్యులు మోర్తాల చందర్‌రావు, నర్ల చంద్రశేఖర్, కేరళకు చెందిన పోలిట్‌బ్యూరో సభ్యుడు కే. శ్రీకుమార్, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, మాడిశెట్టి అరుణ్‌కుమార్, సింగతి సాంబయ్య, పానుగంటి నర్సయ్య, బి. బాబు, మాదం, తిరుపతి, సందెపోగు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో ఇంద్రన్న చిరస్మరణీయం

- చేవెళ్లలో విగ్రహానికి.. కౌకుంట్లలో సమాధి వద్ద నివాళి
- సబితా ఇంద్రారెడ్డి, కుటుంబ సభ్యుల నాయకుల పుష్పాంజలి
- ఇంద్రన్న సేవలు మరువలేనివన్న సబిత ఇంద్రారెడ్డి
- ఆశయ సాధనకు కృషి చేస్తానని వెల్లడి






**చేవెళ్ల, అక్టోబరు 04 (ప్రజా జ్యోతి):** దివంగత మహానేత, మాజీ హోంశాఖ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు నాయకులు, అభిమానులు ఘనంగా స్మరించుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంద్రారెడ్డి స్వగ్రామమైన కౌకుంట్లలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఆయన సమాధి వద్ద సబితా ఇంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇంద్రన్న చేసిన సేవలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిపాయని అన్నారు. ప్రజల కోసం ఇంద్రారెడ్డి చేసిన సేవలు, ఆయన ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. తన చివరి శ్వాస ఉన్నంతవరకు ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఇంద్రారెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ప్రజాసేవను స్మరించుకున్నారు. జయంతి సందర్భంగా చేవెళ్ల, కౌకుంట్లలో నిర్వహించిన కార్యక్రమాలకు పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నేర నియంత్రణ, పటిష్ట నిఘా ఏర్పాటులో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ విజయదుర్గా కాలనీ (జీపీఆర్) లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయవచ్చని, కాలనీలోకి వచ్చి వెళ్లే రహదారులను గుర్తించి సీసీ కెమెరా ఏర్పాటు ద్వారా సేఫ్ అండ్ స్మార్ట్ కాలనీగా విజయదుర్గ కాలనీ నిలుస్తుంది అన్నారు.వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోలీసులతో కలిసి స్ట్రాటజిక్ పాయింట్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీ రక్షణ మరింత బలపడుతుందన్నారు.అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న జనాభా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల లో త్రాగునీటి, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా విజయ దుర్గా కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రాము రాథోడ్, డీఈ పాపమ్మ, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ అధికారులు, మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, విజయ దుర్గ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. రమణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్యాంసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సభ్యులు ఎస్. రాకేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుమన్, వైయస్, బి. సందీప్, విశ్వనాథ రెడ్డి, వినోద్, శివ నాగరాజు, యుగంధర్, దుర్గాప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, చంద్రయ్య, బొబ్బ శ్రీను, పోతినేని ప్రవీణ్, యశ్వంత్, మహమ్మద్ సలీం, మహిళా నాయకురాలు లతా రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపు**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి)** ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా టీడబ్ల్యూయూ నిరంతరం కృషి చేస్తుందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, హయత్‌నగర్-1, 2 డిపోల యూనియన్ గౌరవాధ్యక్షుడు చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. టీజీఎస్ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో టీఎంయూ, ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూయూ మద్దతుతో బరిలో నిలిచిన టీడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డికి కార్మికులంతా అండగా నిలిచి, బాణం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీజీఎస్ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హయత్ నగర్-1, 2 డిపోల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొని కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి, టీడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ, డీఏ అమలుతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటూ వారి ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడబ్ల్యూయూ అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డి హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల సాధనకు ఐక్యత ఎంతో అవసరమని, ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీతో పాటు ఐఎన్‌టీయూసీ (సంజీవ్ రెడ్డి), టీఎంయూ (అశ్వత్థామరెడ్డి), ఎస్‌డబ్ల్యూయూ (వి.ఎస్.రావు) సంఘాలు టీడబ్ల్యూయూకు మద్దతు ప్రకటించాయని నాయకులు వెల్లడించారు.అక్టోబర్ 9న జరగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో కార్మికులంతా ఐక్యంగా బాణం గుర్తుపై ఓటు వేసి మొగుళ్ల రాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, హయత్‌నగర్-1, 2 డిపోల యూనియన్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది





**మేడ్చల్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ 297వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు చాపరాజు ముదిరాజ్ అన్నారు. మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన, మేడ్చల్ ఆర్టీసీ డిపో అధ్యక్షుడు సాటే నరేందర్ వంజరి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బహుజన కార్మిక యూనియన్ నాయకులు పాల్గొని రానున్న ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో 'బాణం' గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూయూ, టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యూనియన్ నాయకులు కృషి చేయాలని నాగరాజు చాపరాజు ముదిరాజ్ అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమకు అండగా నిలిచే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ, మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ, జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు శేఖర్, శివ, జ్ఞానేశ్వర్, మధు, ఆనంద్, రాజు, రాజేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# కౌకూర్--కింది బస్తీ అభివృద్ధికి భారీగా నిధులు

**రూ.90 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రెన్ పైప్‌లైన్ పనులు**

**-- కమ్యూనిటీ హాల్ ఎస్టిమేషన్ ప్రక్రియ వేగవంతం**



**అల్వాల్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్ కింది బస్తీ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. కింది బస్తీలో స్టార్మ్ వాటర్ డ్రెన్ పైప్‌లైన్ పనుల కోసం రూ.90 లక్షల నిధులు మంజూరు కావడంతో స్థానికంగా మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఈ నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేసిన మైనంపల్లి హనుమంత్ రావుకు స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కింది బస్తీ భజన మందిరం వద్ద రెండు అంతస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ ద్వారా మహిళా సాధికారత, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కలగనుంది.కౌకూర్--కింది బస్తీ అభివృద్ధికి కృషి చేస్తున్న మైనంపల్లి హనుమంత్ రావుతో పాటు మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.కౌకూర్--యాప్రాల్ ప్రాంతంలో రూ.9.18 కోట్ల విలువైన బాక్స్ డ్రెన్ పనులకు నిధులు మంజూరు కావడంలో కూడా మైనంపల్లి హనుమంత్ రావు సహకారం ఉందని స్థానికులు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తదితర అధికారులకు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కౌకూర్--యాప్రాల్ ప్రాంతంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, బాక్స్ డ్రైన్లు, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూనే, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మైనంపల్లి హనుమంత్ రావు సహకారంతో కౌకూర్ ప్రాంత సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రయత్నాలు కొనసాగుతాయని మల్లికార్జున్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్లి మల్లేష్, అల్లి పండు, అల్లి సత్యనారాయణ, రూపేష్ కుమార్, శ్రీకాంత్, రాకేష్, కృష్ణ, రాజేష్, భాస్కర్, నరేష్, శ్రవణ్ కుమార్, వాళ్లపు మాధవి, ఆకుల పావని, మొగల కవిత, రాజ్యలక్ష్మి, సత్యమ్మ, భూలక్ష్మి, శ్వేత, సోనీ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ నాయకులు శివరాజ్, ఆసిఫుల్లా ఖాన్, శ్రీశైలం యాదవ్, సయ్యద్ అస్లాం, ప్రవీణ్ జాన్, హేమంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక గ్యార్మి వేడుక... మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే గ్యార్మి వేడుకలు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తాయని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం మగ్దుమ్ నగర్ లోని దర్గా లో స్థానిక ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో గ్యార్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వేడుకలలో గ్యార్మి వేడుక ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. ముఖ్యంగా కుల మతాలకతీతంగా అన్నదాన కార్యక్రమ నిర్వహించి మతసామరస్యాన్ని చాటుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, మహమూద్, హాజీ, సులేమాన్, ముంతాజ్, హమీద్, సాదిక్, గోరెబాయి, విట్టల్, ప్రభు, సత్యరాజు, గోరేమియా, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లి వీకర్ సెక్షన్‌లో డ్రైనేజీ కష్టాలు

**వారం రోజులుగా పొంగిపొర్లుతున్న మురుగు నీరు.. పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది**



**దూలపల్లి, అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** దూలపల్లి డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీకి వెళ్లే దారిలో డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గత వారం రోజులుగా మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా సంబంధిత మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో స్కూల్ విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు మురుగు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్యను వెంటనే పరిష్కరించి మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని బీజేపీ దూలపల్లి డివిజన్ అధ్యక్షురాలు దుర్గ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె కోరారు.

# మతసామరస్యానికి ప్రతీక గార్మి ఉత్సవాలు గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** భారతీయుల ఐక్యతను చాటి చెబుతాయి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుం నగర్ లో ఘనంగా దర్గా గార్మి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు సులేమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గార్మి ఉత్సవాలు మతసామరస్కి గుర్తింపు అని కులము మతము లేకుండా భారతీయులు ఐక్యంగా చేసుకొనే ఉత్సవా0 సంస్కృతి చాలా గొప్పదని అన్నారు భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు పోదామని అన్నాడు ఈ కార్యక్రమంలో డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఎంఏ హమీద్ కమిటీ సభ్యులు హోటల్ సాదిక్ సులేమాన్ ఇస్మాయిల్ ప్రభువు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# నీటిని పొదుపుగా వాడాలి

**- 14వ వార్డులో చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి పర్యటన**

**- నల్లాల పరిశీలన.. ప్రజల సమస్యలపై ఆరా**



**చేవెళ్ల, అక్టోబరు 04(ప్రజా జ్యోతి):** వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి ప్రజలకు సూచించారు. కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 14వ వార్డులో ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని నీటి నల్లాలను పరిశీలించి నీటి సరఫరా, వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదని, ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటిని వృథా చేయొద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. వార్డులు నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం అన్యాయం

ప్రొఫెసర్ హరగోపాల్ దళిత, గిరిజనులే లక్ష్యంగా దోపిడీ: ప్రొఫెసర్ విజయ్
డంపింగ్ యార్డుతో ప్రజారోగ్యానికి ముప్పు: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
స్థానిక ఎమ్మెల్యే వైఖరి అయోమయానికి గురిచేస్తోంది: తిరుమలయ్య
ప్రొఫెసర్ హరగోపాల్ చేతుల మీదుగా ప్రారంభమైన నిరవధిక నిరాహార దీక్షలు










**కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ఎస్‌డీవీపీ జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. జీవో జారీ అయి 90 రోజులు గడుస్తున్నా, జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని నాయకులు విమర్శించారు. నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రముఖ ప్రజా ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభించారు. మొదటి రోజు దీక్షలో యువత పాల్గొన్నారు. ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం అన్యాయం: ప్రొఫెసర్ హరగోపాల్ ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిద్దాపూర్ గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, ప్రజలకు నష్టం కలిగించే అవకాశం ఉన్న డంపింగ్ యార్డు ఏర్పాటుకు జీవో 641 తీసుకురావడం అన్యాయమని అన్నారు. ప్రజలు ప్రశ్నించరని, ఎదురు తిరగరనే భావనతోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న ఆరవ హామీ అయిన ప్రజాస్వామ్య పునరుద్ధరణకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు వద్దని చెబుతున్నప్పటికీ వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పాలమూరు ప్రాంత నాయకుల మెతక వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ పోరాటం ఏ ఒక్క రాజకీయ పార్టీకి పరిమితం కాకుండా, జీవో 641 రద్దు అయ్యే వరకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యమానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మరోసారి దీక్షా శిబిరానికి వచ్చి ప్రజలతో మాట్లాడతానని తెలిపారు.

**దళిత, గిరిజనులే లక్ష్యంగా దోపిడీ: ప్రొఫెసర్ విజయ్**

సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్ మాట్లాడుతూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ ఉద్యమాన్ని యువత గ్రామగ్రామానికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. దేశంలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పచ్చని పంట పొలాల మధ్య ఒకవైపు డంపింగ్ యార్డులు, మరోవైపు డేటా కేంద్రాల ఏర్పాటుతో పర్యావరణానికి నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యపరుస్తూ పాదయాత్రలు వంటి కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

**సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641ను తక్షణమే రద్దు చేయాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, జీవన విధానంపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నాట్కో కంపెనీ, మైక్రోసాఫ్ట్ డేటా కేంద్రాల పరిసరాల్లో భూగర్భ జలాల పరిస్థితిపై కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ప్రభుత్వం ఆలోచించాలని, వెంటనే జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**స్థానిక ఎమ్మెల్యే వైఖరి అయోమయానికి గురిచేస్తోంది: తిరుమలయ్య**

పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుమలయ్య మాట్లాడుతూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో రద్దు అయ్యే వరకు నిరాహార దీక్షలు కొనసాగించాలని అన్నారు. ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీలో డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూనే, షాద్‌నగర్‌కు డేటా కేంద్రాలు ఇవ్వాలని అడగడం అయోమయానికి గురిచేస్తోందని విమర్శించారు. డేటా కేంద్రాల వల్ల కూడా ప్రజలకు నష్టం జరిగే అవకాశాలపై చర్చ జరగాలని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని సూచించారు.

**జీవో 641 రద్దు కోసం ఐక్య పోరాటం: జేఏసీ నాయకులు**

సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన నిరవధిక నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాల ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, పర్యావరణం, ప్రజారోగ్యం, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 641 రద్దు అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు ఎమ్మే సత్యనారాయణ, రవీంద్రనాథ్, శేఖర్ రెడ్డి, రంజిత నాయక్, శ్రీనివాస్, వడ్డే బాలయ్య, గూని మహేష్, రమేష్ నాయక్, కృష్ణయ్య, నార్య, వంశీ తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు నిరాహార దీక్షలో రాజేందర్ రెడ్డి, నాగేష్, రంజిత, బాబురాజ్, నవీన్, శ్రీధర్ ఆచారి, శ్రీకాంత్, మహిపాల్, మల్లేష్ తదితర యువత పాల్గొన్నారు.

# లేబర్ అడ్డా సమస్యకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిష్కారం

**కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పిస్తాం..**
**కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లేబర్ అడ్డా సమస్యకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిష్కార మార్గం చూపించారు. ఎన్నో ఏళ్లుగా లేబర్ అడ్డా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక కాలనీవాసులు, మరోవైపు జీవనోపాధి కోసం అక్కడికి వచ్చే కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం దిశగా అడుగులు వేశారు. ఈ సందర్భంగా గురువారం లేబర్ అడ్డా వద్ద స్థానిక కాలనీవాసులు, కార్మికులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. లేబర్ అడ్డా వద్ద కొంతమంది కార్మికులు రోడ్లపైనే మూత్ర విసర్జన చేయడం, పేకాట ఆడటం, రోడ్ల పక్కనే నిద్రించడం వంటి చర్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మహిళలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు సైతం తలెత్తుతున్నాయని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా లేబర్ అడ్డాను మరో ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీవాసుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.. ఎన్నో సంవత్సరాలుగా ఇదే ప్రాంతాన్ని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రేడియో స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్ ప్రాంతంలో కార్మికుల కోసం ప్రత్యేకంగా మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం, ఎండకు, వానకు ఇబ్బందులు లేకుండా విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సూచించిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు కార్మికులు సైతం అంగీకారం తెలిపారు. లేబర్ అడ్డా వద్ద ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్మికులు, కాలనీవాసులు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. లేబర్ అడ్డాను పక్క ప్రాంతానికి తరలించడంతో పాటు కార్మికులకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడంపై స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, కార్మికుల జీవనోపాధికి భంగం కలగకుండా పరిష్కారం చూపడంపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారాస అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, గుత్త లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్‌తో పాటు పలువురు కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల సమస్యలపై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆరా





**-- మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ),బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మల్క కొమరయ్య పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం,వసతి గదులు, పారిశుధ్య నిర్వహణ,ఇతర మౌలిక వసతులపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ..పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని, గురుకులాల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచేలా పరిశుభ్రమైన వాతావరణం,మెరుగైన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, తగిన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. అలాగే విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేటలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభం

**24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి**



**మోమిన్ పేట్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారం భోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ గౌడ్, రావులపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి, డాక్టర్ జిమ్మే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ మేనేజ్మెంట్ మహమ్మద్ హర్షద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల ఎమర్జెన్సీ సేవలు, జనరల్ మెడిసిన్, డయాగ్నొస్టిక్ సేవలు, ఫార్మసీ, డయాగ్నొస్టిక్ ల్యాబ్ వంటి పలు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. డాక్టర్స్ అందు బాటులో ఉంటారన్నారు మోమిన్‌పేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆస్పత్రి మేనేజ్మెంట్ మహమ్మద్ హర్షద్ ను అభినందించారు అనంతరం ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను నాయకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ గంగాధర్ రఫీ యుద్దీన్ శ్రావణ్ నాయకులు మల్లయ్య ఏ రాజ్ పాషా పడియాల బాబు.బాబుమియా ప్రవీణ్ నర్సింలు మానేయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులారా..ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

**అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి**
**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 04 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో తమ పేరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ కోరారు.పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైనదని,అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.అర్హులైన పట్టభద్రులు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకొని,డిగ్రీ ఉత్తీర్ణతకు సంబంధించిన ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు గడువులోగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, అనంతరం ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని కోరారు.ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత కూడా అని తెలిపారు.అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

# వన్యప్రాణుల పరిరక్షణకు పరుగులు

**- నేషనల్ వైల్డ్‌లైఫ్ డే సందర్భంగా 5కే, 10కే, 16కే, 32కే రన్**
**- పాల్గొన్న వెయ్యి మందికి పైగా రన్నర్లు**



**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** నేషనల్ వైల్డ్‌లైఫ్ డే సందర్భంగా వన్యప్రా ణులు, అడవుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటిచెప్పేందుకు తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక రన్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే, 10కే, 16కే, 32కే విభాగాల్లో నిర్వహించిన ఈ రన్‌లో వివిధ వర్గాలకు చెందిన రన్నర్లు పాల్గొని పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో రన్నర్లు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ రన్‌లో పోలీస్ శాఖ సిబ్బందితో పాటు డీఎస్పీ అంజయ్య పాల్గొన్నారు. అటవీ శాఖ తరఫున ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి. నాగేశ్వర్‌రావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజుతో పాటు పలువురు అటవీశాఖ సిబ్బంది పాల్గొని రన్నర్లను ప్రోత్సహించారు.

# మహిళా సమైక్య భవనం వద్ద కల్టివేటర్ మాయం...!



**తాండూరు అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండల మహిళ సమైక్య పరిధిలో కొనసాగుతున్న కస్టమర్ హై రింగ్ సెంటర్లో ఉన్న వ్యవసాయ పరికరాలలో కల్టివేటర్ మాయమైన సంఘటన వెలుగు చూసింది. గత రెండు నెలల క్రితమే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కల్టివేటర్ ను తీసుకువెళ్లినట్లు అనుమానిస్తున్న మహిళా సమాఖ్య ప్రతినిధులు సైలెంట్ గా ఉండిపోయారు. తాజాగా 15 రోజుల క్రితం నిర్వహించిన సోషల్ ఆడిట్ లో కల్టివేటర్ పరికరం కనిపించకపోవడంతో పొంతనలేని సమాధానం చెప్పినట్లు తెలిసింది. కల్టివేటర్ అద్దెకు ఇస్తే రికార్డులో పేరు నమోదయి ఉండాలి కానీ ఎవరికి ఇచ్చింది ఎవరు తీసుకెళ్లింది సరైన వివరాలు లేకపోవడంతో కల్టివేటర్ను ఎవరైనా దొంగిలించారా లేక ఏమైంది అనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇట్టి విషయంపైన సరైన వివరణ కోసం అడిగిన మహిళా సమైక్య ప్రతినిధులు సమాధానం చెప్పలేనట్లు తెలుస్తుంది. కస్టమర్ హైరింగ్ సెంటర్లో ఉన్న కల్టివేటర్ ను ఎవరికైనా దొంగిలించార, లేదా అద్దెకు ఇచ్చారా అనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్కు కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ గ్లోబల్ లీడర్షిప్ అవార్డు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ కాన్సుల్, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్కు అరుదైన గౌరవం దక్కింది. లండన్లోని చారిత్రాత్మక మార్ల్బరో హౌస్లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ ఆన్ లాంగెవిటీ అండ్ హెల్తీ ఏజింగ్ సదస్సులో కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ ఆయనను ప్రతిష్టాత్మక 'కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్ గ్లోబల్ లీడర్షిప్ అవార్డు'తో సత్కరించింది. దౌత్య రంగం, పర్యావరణహిత జీవనం, అంతర్జాతీయ సహకారానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆహ్వానించి ఈ అవార్డు ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనకు దక్కిన గొప్ప గౌరవమని, దౌత్యపరమైన, అంతర్జాతీయ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో, ప్రజల దీర్ఘాయువు, సంక్షేమం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో అంతర్జాతీయ చర్చలు, విజ్ఞాన మార్పిడి, దేశాల మధ్య సహకారం ఎంతో కీలకమన్నారు.ఈ అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ప్రత్యేక అతిథిగా, వక్తగా హాజరయ్యారు. దీర్ఘాయువు, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు, మానవాళి శ్రేయస్సు భవిష్యత్తుపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించింది. కామన్వెల్త్ వేదికపై కజకిస్తాన్కు ప్రాతినిధ్యం వహించే గౌరవాన్ని పొందారు. ప్రపంచ ఆరోగ్యం, అంతర్జాతీయ సహకారం, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన అంశాలపై చర్చలు జరిపారు. 56 స్వతంత్ర, సమాన సభ్య దేశాలతో కూడిన కామన్వెల్త్ కూటమి చర్చలు, సహకారం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రజల మధ్య సత్సంబంధాల బలోపేతానికి ఒక అంతర్జాతీయ వేదికను అందిస్తోంది. మార్ల్బరో హౌస్లోని కామన్వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన అంతర్ ప్రభుత్వ సంస్థగా వ్యవహరిస్తూ ఆరోగ్యం, అభివృద్ధి, విద్య, వాణిజ్యం, సుపరిపాలన, శాంతి, స్థిరమైన అభివృద్ధి వంటి రంగాలలో సభ్య దేశాల మధ్య సహకారానికి తోడ్పాటు అందిస్తోంది. 1962లో ఏర్పాటైన కామన్వెల్త్ మెడికల్ అసోసియేషన్' (సీఎంఏ), కామన్వెల్త్ దేశాలలో వైద్య రంగ సహకారాన్ని బలోపేతం చేయడానికి, జాతీయ వైద్య సంఘాలకు మద్దతు ఇవ్వడానికి, వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి, ఆరోగ్య సంరక్షణతో పాటు వైద్య నైతికతను పెంపొందించడానికి అంకితమైన అంతర్జాతీయ వృత్తిపరమైన సంస్థ.ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవన విధానం పట్ల డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్కు ఉన్న నిబద్ధత మ్యాక్ ప్రాజెక్ట్స్ ప్రమోటర్, మేనేజింగ్ డైరెక్టర్గా ఆయన పోషిస్తున్న పాత్రలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. దీని ద్వారా ఆయన స్వచ్ఛమైన, పచ్చని,ఆరోగ్యకరమైన జీవనం అనే సిద్ధాంతాన్ని బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు.బీటీఆర్ గ్రీన్స్ ద్వారా మ్యాక్ ప్రాజెక్ట్స్ పర్యావరణహిత అభివృద్ధిని, పచ్చదనంతో కూడిన ప్రదేశాలను, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తోంది.

# ఫార్చ్యూన్ అవెన్యూలో రూ.88 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

కౌకూర్--యాప్రాల్ అభివృద్ధికి మరో ముందడుగు



**అల్వాల్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** యాప్రాల్ డివిజన్--189, కౌకూర్ పరిధిలోని ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది. కాలనీలోని రెండు ప్రధాన వీధుల్లో రూ.88 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం కాలనీ పెద్దలు, స్థానికుల సమక్షంలో శ్రీకారం చుట్టారు.తెలంగాణ మాస్ డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంత్ రావు సహకారం, చొరవతో ఈ పనులు చేపడుతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో చాలాకాలంగా ఉన్న రహదారి సమస్యకు సీసీ రోడ్ల నిర్మాణంతో పరిష్కారం లభించనుందని తెలిపారు.సీసీ రోడ్ల పనులు పూర్తయిన అనంతరం కాలనీవాసులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవడం, రాకపోకలకు ఏర్పడే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సహకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న మైనంపల్లి హనుమంత్ రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కౌకూర్--యాప్రాల్ ప్రాంతంలో అభివృద్ధి పనులకు పరిపాలనా పరంగా సహకరిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్, ఐఏఎస్కు తుడిమెళ్ల మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వ నిధులు కేటాయిస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మల్లికార్జున్ తెలిపారు. కౌకూర్ యాప్రాల్ ప్రాంతంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, కౌకూర్--యాప్రాల్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీలో రూ.88 లక్షలతో రెండు ప్రధాన వీధుల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి సహకరించిన మైనంపల్లి హనుమంత్ రావు, తుడిమెళ్ల మల్లికార్జున్, జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్, ఐఏఎస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఎం. సుధాకర్ (అధ్యక్షులు), పి. సుబ్బారావు (ప్రధాన కార్యదర్శి), నాగరాజ్ రావు (కోశాధికారి), పి. భాస్కర్ (అదనపు సంయుక్త కార్యదర్శి), అబ్దుల్ సలాం, ఖాదర్ హుస్సేన్, సునీల్, గౌతమ్ రాయ్, జి. మురళి, చంద్రారెడ్డి, సత్యనారాయణ, టి. నంబియార్, ముని బాబు, సతీష్ చంద్ర, రవినేష్, వెంకటేశ్వర్లు, ముఖేష్, రాజు, యోగప్రభ, కళాభారతి, వంశీ ప్రియ, శైలజ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్, మల్లేష్, ఆసిఫుల్లా ఖాన్, సయ్యద్ అస్లాం, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్, భరత్, హేమంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాగీర్ భూముల్లో అక్రమ ప్లాట్ల వ్యాపారం

**అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా ప్లాట్ల విభజన..నిర్మాణాలు**

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న స్థానికుల ఆరోపణలు**

**ఫిర్యాదులు వస్తే నిబంధనల మేరకు చర్యలు: అధికారులు**







**షాబాద్ మండల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండలం పెదవేడు గ్రామంలో పేదల జీవనోపాధి కోసం కేటాయించినట్లు పేర్కొంటున్న సర్వే నెంబర్ 11/2/1 లో గల జాగీర్ భూముల్లో అక్రమ ప్లాట్ల వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. కొందరు భూ దళారులు ఈ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారనేవిమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామపంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే భూములను ఇష్టారాజ్యంగా ప్లాట్లుగా విభజించడం, నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి భూముల లావాదేవీలు సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాగీర్ భూముల విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాట్లుగా విభజించి విక్రయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు, పేదలకు కేటాయించిన భూముల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ, మండల రెవెన్యూ అధికారులు స్పందిస్తూ.. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలు లేదా భూముల వ్యవహారాలపై ఫిర్యాదులు అందితే నిబంధనల ప్రకారం పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీరామ్ నగర్‌లో రూ.21.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**మైనంపల్లి హనుమంత్ రావు సహకారం.. తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతర ఫాలోఅప్**



**అల్వాల్, అక్టోబర్ 4( ప్రజా జ్యోతి)** కౌకూర్--యాప్రాల్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. కాలనీలో రూ.21.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ అభివృద్ధి పనులకు మైనంపల్లి హనుమంత్ రావు సహకారం, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతర ఫాలోఅప్‌తో ముందడుగు పడిందని స్థానికులు తెలిపారు. కాలనీలో రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పనులు మంజూరయ్యేలా కృషి చేసినట్లు మల్లికార్జున్ తెలిపారు.అదేవిధంగా కాలనీ ప్రజల భద్రత, సౌకర్యం కోసం స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేసి, వీధి దీపాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కిష్టయ్య, గోమారం అంజిరెడ్డి, వలపు నర్సింగరావు, హనుమంతరావు, ఆనంద్, అంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, శివ, కావ్య, కిష్టమ్మ, కరుణ, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలరాజు, రాంరెడ్డి, శివరాజ్, మల్లేష్, అసిఫుల్లా ఖాన్, పాండు, సత్యనారాయణ, సయ్యద్ అస్లాం, ప్రవీణ్, జాన్, కృష్ణ గౌడ్, రాకేష్, రాజేష్, హేమంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని గౌరవిస్తే సమాజం ఎదుగుతుంది..

**విద్యార్థుల భవిష్యత్తును గురించి తపించేది ఉపాధ్యాయుడు..**

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చేర్మెన్ టేకుల సుదర్శన్ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయుడిని గౌరవించే సమాజమే విద్యావంతమైన సమాజంగా ఎదుగుతుందని, టేకుల సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం జోనల్ స్థాయి ప్రవేట్ ఉత్తమ ఉపాధ్యాయుల ఆత్మీయ పురస్కారంలో పాల్గొన్న, మున్సిపాలిటీ చేర్మెన్ టేకుల సుదర్శన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులను ఆత్మీయ పురస్కారంతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేనని, విద్యార్థిని మంచి పౌరుడిగా, ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ప్రతిరోజూ కష్టపడుతున్నారు. తమ వ్యక్తిగత సమస్యలను పక్కనపెట్టి పిల్లలకు విద్యాబోధన చేస్తున్నారు. కానీ వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం, ఆర్థిక భద్రత లభిస్తున్నాయా అనేది మనం ఆలోచించాల్సిన విషయం అని తెలిపారు. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు, సమాజ భవిష్యత్తును నిర్మించే శిల్పి అని కొనియాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య సదుపాయాలు, సెలవులు, మెరుగైన పని వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు అభివృద్ధి చెందాలి.. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.. అదే సమయంలో ఆ అభివృద్ధికి పునాది అయిన ఉపాధ్యాయుల జీవితాలు కూడా బాగుండాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కష్టాలను గుర్తించడం అంటే కేవలం వారి సమస్యలను వినడం మాత్రమే కాదు, వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం అని అన్నారు.

# సింహ గర్జన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**- బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సమత వెంకట్‌రెడ్డి, సున్నపు వసంతం**



**చేవెళ్ల, అక్టోబరు 04(ప్రజా జ్యోతి):** ఓబీసీల హక్కులు, రిజర్వేషన్ల సాధన కోసం శంషాబాద్‌లో నిర్వహించిన ఓబీసీ సింహగర్జన మహాసభకు చేవెళ్ల కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బస్సులు, ఇతర వాహనాల్లో సభకు బయలుదేరారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓబీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, తగిన రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో సింహగర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'జిస్కీ జిత్నీ సంఖ్యా.. ఉత్నీ హిస్సేదారీ' (ఎవరి సంఖ్య ఎంతైతే.. అంత వాటా) నినాదాన్ని సాకారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సభను విజయవంతం చేసేందుకు చేవెళ్ల నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

# శంషాబాద్ ఓబీసీ సింహగర్జన సభకు తరలిన తలకొండపల్లి కాంగ్రెస్ శ్రేణులు

**కాంగ్రెస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**తలకొండపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** శంషాబాద్ మండలంలోని గొల్లపల్లిలో ఆదివారం జరిగిన ఓబీసీ సింహగర్జన మహాసభకు తలకొండపల్లి మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.తలకొండపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు.టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో,ప్రత్యేక వాహనాల్లో ఓబీసీ నాయకులు,కార్యకర్తలు శంషాబాద్ కు బయలుదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లు ఓబీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేసి సామాజిక న్యాయం చేసిందన్నారు.శంషాబాద్ లో జరిగే ఈ సింహగర్జన సభ దేశ చరిత్రలోనే మైలురాయిగా నిలుస్తుందని,కల్వకుర్తి నియోజకవర్గం నుండి వేలాది మంది తరలివెళ్లడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సర్పంచులు అవురుచింతల రమేష్,శ్రీనివాస్ నాయక్,మెరిగే భారతమ్మ గోపాల్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,ఏఎంసీ డైరెక్టర్లు అజీమ్,వెంకట్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,దాసరి యాదయ్య,తిక్కల వెంకటయ్య,రేణు రెడ్డి,కాకి కృష్ణ,అవంచ నరసింహారెడ్డి,శ్రీశైలం,పబ్బతి వెంకటయ్య,జనార్ధన్,రవి కిరణ్,ఆరీఫ్,జుట్టు తిరుపతి,మహేందర్,ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,నరసింహ,రాజేందర్,పవన్ సురేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన గృహ నిర్మాణాలకు మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రాధాన్యం

**నాగోల్ లో ఘనంగా మహదేవ్ ఇన్ ఫ్రా డెవలపర్స్ బ్రోచర్ లాంచింగ్**

**అత్యాధునిక సాంకేతికతతో నిర్మాణాలు.. మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవికుమార్**

**అబ్దుల్లాపూర్‌మెట్ అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** నాణ్యమైన నిర్మాణాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినియోగదారుల నమ్మకమే ప్రధాన లక్ష్యంగా మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ముందుకు సాగుతోందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవికుమార్ తెలిపారు. ఆదివారం నాగోల్ లో మహాదేవ్ ఇన్ఫ్రా డెవలపర్స్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నం నోముల దయానంద్ గౌడ్, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న, సినీ నటులు సెల్వ రాజు వర్మ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి మహాదేవ్ ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్,ఎండి బాలమణి రవికుమార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా బ్రోచర్ ను లాంచింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలమోని రవికుమార్ మాట్లాడుతూ కేవలం నిర్మాణాలకే పరిమితం కాకుండా వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలను ఏర్పరచుకోవడమే తమ సంస్థ ప్రత్యేకత అని పేర్కొన్నారు. పారదర్శకత, భద్రత, నాణ్యతకు పెద్దపీట వేస్తూ ప్రతి ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు నిపుణులైన సిబ్బంది, అనుభవజ్ఞులైన కార్మికులతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

**నాణ్యతతో కూడిన నిర్మాణాలే మా ప్రత్యేకత**

కష్టపడి పనిచేయడం, అంకితభావం, వృత్తి నైపుణ్యంతో మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రవికుమార్ వివరించారు. ప్రాజెక్టు ప్రారంభ దశలో డిజైన్ రూపకల్పన నుంచి నిర్మాణ పనులు, తుది అప్పగింత వరకు ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యాధునిక నిర్మాణ పద్ధతులు, వనరుల సమర్థ వినియోగం, కఠినమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులో, కేటాయించిన బడ్జెట్ పరిధిలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ విధానమన్నారు. వినియోగదారుల ఆశయాలను వాస్తవరూపంలోకి తీసుకురావడంతో పాటు వారికి నమ్మకమైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.



**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక విజన్**

భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టమైన దిశానిర్దేశంతో ముందుకు సాగుతూ, వినియోగదారుల పెద్ద కలలను సాకారం చేయడమే మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ విజన్ అని రవికుమార్ పేర్కొన్నారు. నేటి ఆలోచనలను రేపటి వాస్తవాలుగా తీర్చిదిద్దుతూ, ఆధునిక జీవనశైలికి అనుగుణమైన నిర్మాణాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సౌకర్యవంతమైన, సురక్షితమైన, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణ పరిష్కారాలను అందించడం తమ సంస్థ మిషన్ అని వివరించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలనే లక్ష్యంతో నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ ప్రాజెక్టులను రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**అన్ని సౌకర్యాలకు చేరువలో అనువైన ప్రాంతం**

మహదేవ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రాజెక్టు ప్రాంతం పలు కీలక ప్రాంతాలకు చేరువలో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. రిజర్వ్ ఫారెస్ట్‌కు నడక దూరంలో ఉండటంతో పాటు గోల్డెన్ లివ్స్ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలకు సమీపంలో ఈ ప్రాంతం ఉంది. నాగోల్ మెట్రో స్టేషన్‌కు ఐదు నిమిషాలు, ఉప్పల్ క్రాస్‌రోడ్స్‌కు ఎనిమిది నిమిషాల ప్రయాణ దూరంలో ఉండటం రవాణా పరంగా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే కమినేని ఆసుపత్రి, కొహెడ ప్రాంతాలకు ఎనిమిది నిమిషాలు, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్ ఇంటర్నేషనల్ స్టేడియానికి పది నిమిషాలు, ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 10కు 12 నిమిషాల ప్రయాణ దూరంలో ఈ ప్రాంతం ఉందని సంస్థ వెల్లడించింది.

**వినియోగదారుల నమ్మకమే మా విజయానికి పునాది**

వినియోగదారులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకమైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని బి. రవికుమార్ తెలిపారు. ప్రతి ప్రాజెక్టులో నాణ్యత, భద్రత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వినియోగదారుల ఆశయాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. మెరుగైన గృహ నిర్మాణ పరిష్కారాలతో పాటు సౌకర్యవంతమైన జీవనశైలిని అందించడమే తమ ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ప్లాట్ నంబర్ 24, రోడ్ నంబర్ 14, శ్రీనివాస కాలనీ, శివాలయం సమీపంలో, ఫత్తులగూడ, హైదరాబాద్--500068. ఈ-మెయిల్: ఝ్షుఞుఎవజఅఅటతీఞుఎవజవశ్రీశీజూవతీం999ఏస్త్రఝఱశ్రీ.ఛ శీఎ లో సంప్రదించాలన్నారు.

# పది లక్షల విశ్వకర్మలకు రాజకీయ ప్రాతినిధ్యం కరువు

**బీసీ కోటాలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి**

**వృత్తుల విభజనతో జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారు**

**ప్రెస్‌క్లబ్ రౌండ్‌టేబుల్ సమావేశంలో విశ్వకర్మ జేఏసీ చైర్మన్ దేవరకొండ కాళిదాస్**

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో పది లక్షలకు పైగా జనాభా కలిగిన విశ్వకర్మ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం అన్యాయమని విశ్వకర్మ జేఏసీ చైర్మన్ దేవరకొండ కాళిదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ వృత్తుల ఆధారంగా విశ్వకర్మలను విభజించి చూపడం వల్ల వారి వాస్తవ జనాభా తక్కువగా కనిపిస్తోందని అన్నారు. బీసీ కోటాలో గవర్నర్ కోటా కింద విశ్వకర్మలకు ఎమ్మెల్సీ పదవి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విశ్వకర్మ జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. విశ్వకర్మలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ రాజకీయంగా తగిన గుర్తింపు లభించడం లేదని కాళిదాస్ పేర్కొన్నారు. కులవృత్తుల ఆధారంగా విశ్వకర్మలను వేర్వేరు వర్గాలుగా పరిగణించడం వల్ల సమష్టి జనాభా, సామాజిక బలం తెరమరుగవుతున్నాయని అన్నారు. విశ్వకర్మలందరినీ ఒకే సామాజిక సమూహంగా గుర్తించి వారి జనాభా, సమస్యలు, హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పది లక్షలకు పైగా జనాభా ఉన్న సామాజిక వర్గానికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆలోచించాల్సిన అంశమని పేర్కొన్నారు. జనాభా ఉన్నప్పటికీ రాజకీయ నిర్ణయాల్లో భాగస్వామ్యం కల్పించకపోతే ఆ వర్గ సమస్యలు ప్రభుత్వాల దృష్టికి ఎలా వస్తాయని ప్రశ్నించారు. బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో విశ్వకర్మలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ముఖ్యంగా గవర్నర్ కోటా కింద బీసీ సామాజిక వర్గానికి కేటాయించే ఎమ్మెల్సీ పదవుల్లో విశ్వకర్మలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.




విశ్వకర్మల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని కాళిదాస్ పిలుపునిచ్చారు. వృత్తుల ఆధారంగా విడిపోయిన వారంతా సంఘటితమై తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని సూచించారు. అందులో భాగంగా నవంబర్ 14న జేఏసీ ఎన్నికలు నిర్వహిం చాలని తీర్మానించారు. ఎన్నికల్లో విశ్వకర్మ కులానికి చెందిన ఐటీ, డాక్టర్స్, జర్నలిస్ట్,వివిధ రంగాల పెద్దలు, అధికారులను భాగస్వామ్యం చేస్తామని ఆయన పేర్కొన్నారు. విశ్వకర్మలకు రాజకీయ ప్రాతినిధ్యం, బీసీ కోటాలో సముచిత వాటా సంప్రదాయ వృత్తుల పరిరక్షణ తదితర అంశాలపై తమ అభిప్రాయాలను పలువురు వెల్లడించారు. విశ్వకర్మల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఐక్యంగా కృషి చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. కార్య క్రమం లో విశ్వకర్మ జేఏసీ నాయకులు రవీంద్రాచారి, డాక్టర్ శ్యాం సుందర్ విరశేఖర చారీ లతో పాటు పెద్ద సంఖ్యలో విశ్వకర్మ లు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్షనికి... రైతు నిండు ప్రాణం బలి






**భూమి కోసం ఆగిన పేద గుండె..!**

**నాడు రికార్డులో ఉన్న భూమి నేడుభూమి లేనట్లు**

**అధికారులు రికార్డులు చూయిస్తున్నారు.**

**రైతులు చనిపోతున్న పట్టించుకోని అధికారులు**

**షాబాద్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది బుడగ జంగం (ఎస్టి బిచ్చగాడు) కుటుంబానికి చెందిన వారణాసి యాదయ్య(50) శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం భూమి గురించి మాట్లాడి పడుకున్న తర్వాత అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. యాదయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. యాదయ్య తండ్రి పేరుపై సర్వే నంబర్ 483లో నాలుగు ఎకరాల ప్రభుత్వ (లావని) భూమి ఉన్నట్లు తెలిపారు.ఈ యొక్క భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది . అప్పుడు ప్రభుత్వం 4 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు అధికారులు. కానీ ఇప్పుడు ఎలాంటి భూమి లేనట్లు అధికారులు రికార్డులు చూయిస్తున్నారు. ఈ విషయంపై తన కొడుకు కోడలు పలుమార్లు ఎమ్మార్వో ఆఫీస్ కు ఆర్డిఓ ఆఫీస్ కు తిరిగారు. మాభూమి చూయించండి సార్ అని ఎంత మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదు ఈ విషయంపై మనస్థాపానికి గురైన యాదయ్య రాత్రి గుండెపోటుతో మరణిం చారు యాదయ్య మరణానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే అని తను ఎన్నోసార్లు భూమి విషయమై బాధపడి బాధపడి అన్నం తినక గుండె పగిలి చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు... ఈ విషయంపై గ్రామస్తులు కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే యాదయ్య మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

షాబాద్ ఎమ్మార్వో ఆర్ఐ ఇద్దరు కుమ్మక్కై పేద ప్రజల భూమిని ఉన్న వాళ్లకు లేనట్టుగా లేని వాళ్లకు ఉన్నట్టుగా చూయించారని ఆరోపిస్తున్నారు..అలా చూయించినట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు... ఆర్ఐ విజయ్ కుమార్ తన బంధువుల పేర్లను కూడా ఈ భూమిలో ఉన్నట్లు చూయిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనిపక్షంలో మరికొన్ని ప్రాణాలు పోయే అవకాశం ఉన్నట్లు గ్రామ సర్పంచ్ తెలుపుతున్నాడు...ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి నిజమైన రైతులకు భూమిని కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు...యాదయ్య మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భూమి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేడుకుంటున్నారు...

# తల్లోజు ఆచారి పిలుపు మేరకు బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



**తలకొండపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చలిచీమల రంగయ్య కుమారుడు చలిచీమల రామచంద్రయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన వారి మృతితో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి స్పందించి,బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఆయన పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.చలిచీమల రామచంద్రయ్య దశదిన కార్యక్రమం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి ఈ సహాయాన్ని అందించారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం మానవతా ధర్మమని,భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.బీజేపీ అంటే కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని,ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచే పార్టీ అని తల్లోజు ఆచారి నిరూపించారని నాయకులు కొనియాడారు.పార్టీలకు అతీతంగా సాయం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుర్గాపురం తిరుపతయ్య,,బీజేవైఎం నాయకులు పోతుగంటి మహేష్,బండి యాదయ్య, జాంగిర్, నూకం మహేష్,వంగేశ్వరం సిద్దయ్య,బూత్ అధ్యక్షులు అశ్వ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవునిపడకల్ అభివృద్ధికి నిధులు కేటాయిచాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

**తలకొండపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ నాయకులు ఆదివారం హైదరాబాద్ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలి శారు.గ్రామంలో ఎంతోకాలంగా పెం డింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, మరియు గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మహిళా సమాఖ్య భవనాన్ని త్వరగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.మహిళా సంఘాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం మంజూరు చేసిన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజకు హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు.దేవునిపడకల్ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని,త్వరలోనే అన్ని పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.



# పడకల్ లో ఘనంగా కెవిపీఎస్ 29వ ఆవిర్భావ వేడుకలు



**తలకొండపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపీఎస్) ఆవిర్భవించి 29 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ కెవిపీఎస్ కార్యదర్శి చెవిటి మహేష్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .కెవిపీఎస్ సంఘం ఏర్పడి 29 ఏళ్లు అయ్యిందని, రాష్ట్రంలో,రంగారెడ్డి జిల్లాలో అనేక పోరాటాలు చేసి ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించామన్నారు.ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసి చట్టాన్ని సాధించామని తెలిపారు.కుల వివక్షతపై రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేయగా 63 రకాల వివక్షతలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బి.వి.రాఘవులు,జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాల్లో సైకిల్ యాత్ర చేసి పోరాటం చేయడంతో అప్పటి ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు.నేటికీ దళితులు,మైనార్టీలు,కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు జరుగుతున్నాయని,కులాంతర వివాహాలకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తలకొండపల్లి మండల కార్యదర్శి దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ...యువతీ యువకులు సమాజ మార్పు కోసం ముందుకు రావాలని, కుల వివక్షత అనేది మానసిక జబ్బు అని,మనిషిని మనిషిగా చూడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీహెచ్ రమేష్,మాజీ ఉప సర్పంచ్ జె.నరసింహా,వార్డు మెంబర్లు సీహెచ్ విమలమ్మ, బి.చందు,(కెవిపీఎస్) సభ్యులు బి.మహేష్,ఎస్.శ్రీకాంత్,సీహెచ్ రమేష్,బి. నవీన్,బి. కృష్ణ, పుల్లయ్య, జె.జంగయ్య,బి.సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో ఘనంగా అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం







**తలకొండపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో నూతనంగా అత్యాధునిక వసతులతో నిర్మించిన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ వేడుక ఆదివారం అత్యంత వైభవంగా ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,బీజేపీ జాతీయ నేత తల్లోజు ఆచారి,మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ వానరాహి రాములమ్మలు హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి,రిబ్బన్ కట్ చేసి ఫంక్షన్ హాల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఎం.డి. మహమూద్ ను శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ..వెల్జాల్ గ్రామం రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని,ఇలాంటి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం వల్ల వెల్జాల్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు శుభకార్యాలు,వివాహ వేడుకలు,నిశ్చితార్థాలు,పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఎం.డి. మహమూద్ కుటుంబానికి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో నిర్మించడం అభినందనీయమని,వారి వ్యాపారం మరింత వృద్ధి చెంది,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఫంక్షన్ హాల్ లో అన్ని సౌకర్యాలు కల్పించడం సంతోషకరమన్నారు. బీజేపీ నేత తల్లోజు ఆచారి మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో ఇలాంటి ఆధునిక ఫంక్షన్ హాల్ రావడం సంతోషకరమని,గ్రామ అభివృద్ధికి ఇలాంటి నిర్మాణాలు దోహదపడతాయని, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు ఎం.డి. మహమూద్ మాట్లాడుతూ తమను ఆదరించి ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ ధరలోనే అన్ని వసతులతో ఫంక్షన్ హాల్ ను ప్రజలకు అందుబా టులోకి తీసుకువచ్చామని, అందరూ ఆదరించాలని కోరారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులందరినీ ఫంక్షన్ హాల్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు. తధానంతరం వెల్జాల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ వేడుకలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ దేమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సర్పంచులు అవురుచింతల రమేష్,శ్రీనివాస్ నాయక్,కళ్యాణ్ నాయక్,మెరిగే భారతమ్మ గోపాల్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,ఏఎంసీ డైరెక్టర్లు అజీమ్,చెర్ల వెంకట్ రెడ్డి,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,ఉప సర్పంచ్ విజయ లక్ష్మి విజయ్ కుమార్,దాసరి యాదయ్య,తిక్కల వెంకటయ్య,రేణు రెడ్డి,కాకి కృష్ణ,అవంచ నరసింహారెడ్డి,శ్రీశైలం, పబ్బతి వెంకటయ్య,జనార్ధన్,రవి కిరణ్,ఆరీఫ్, మహేందర్, ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు కాలే మహేష్, సీనియర్ నాయకులు ఎండి జాఫర్,భాస్కర్, విజయ్ కుమార్, బీజేపీ తరపున మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు,గట్టి ఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్,దళిత మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజు,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,రాఘవేంద్రర్ గౌడ్ సీనియర్,నాయకులు సుదర్శన్ రెడ్డి,వెంకటయ్య,హరికాంత్,బాలకృష్ణ,శ్రీశైలంయాదవ్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సహాయం

**శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మహేష్ రెడ్డి కి ఘన సన్మానం**







**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాఠశాల భవన నిర్మాణం కోసం 12 టన్నుల ఉక్కును అందించి విద్యా సంస్థ అభివృద్ధికి సహకరించినందుకు ఆయన సేవలను పాఠశాల నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యాదానం అత్యంత గొప్ప దానమని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ కొనసాగుతాయని తెలిపారు. భవన నిర్మాణ పనుల కోసం అదనంగా మరో 8 ట్రిప్పుల ఆర్ఎంసీ కాంక్రీట్‌ను అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చెట్టుకింది సత్యనారాయణ, కార్యదర్శి ఆలూరు వెంకటేశం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి

**-కోటబాస్పల్లి లో 72 వ జయంతి వేడుకలు**

**-విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అభిమానులు**





**తాండూరు అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :-** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి దివంగత నేత పట్లోళ్ళ ఇంద్రారెడ్డి సేవలు ఎన్నటికీ మరచిపోలేమని ఇంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్( సిటీ కేబుల్ ఎండి) గొటిగా నర్సింహారెడ్డి గుర్తు చేశారు. తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో స్థానిక ప్రజలు అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ( సిటీ కేబుల్ ఎండి ) గొటిగ నర్సింహారెడ్డి (బాబన్న) మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కార్మిక, హోం శాఖ మంత్రిగా సేవలందించి ఎంతోమంది గ్రామీణ పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఆయన సేవలు మరువలేనివి అని చెప్పారు. తాండూరు ప్రాంతంలో నాపరాతి పరిశ్రమలు అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధి కోసం. గని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కార్మికుల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహా నాయకుడు పి. ఇంద్రారెడ్డి అని కొనియాడారు ఆయన ఆశయాలకు అనుగుణంగా ఇంద్రారెడ్డి సతీమణి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ప్రజాసేవకు అంకితం అవుతూ ప్రజాభిమానాన్ని కూడగట్టుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొటిగ రాజ శేఖర్ రెడ్డి, ఎల్మకన్న పిఏసిఎస్ డైరెక్టర్ చాకలి నర్సిములు, చాకలి వెంకట్, వీవీ రెడ్డి, బోయిని జగదీష్, గుర్రంపల్లి మధు,కిష్టప్ప,బురానుద్దీన్, ఎండి గౌస్, బోయిని నవీన్, వడ్డే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీకి కూతవేటు దూరంలో బెల్టు షాపులు

**అధికారుల కంటికి కనిపించడం లేదా....?**

**ఏ సమయం ఎలా ఉంటుందో ఎవ్వరు చెప్పలేరు**

**అసలే అన్యంపుణ్యం ఎరుగని బాలికలు**

**ఏదైన జరగరానిది జరగాకనే చర్యలు చేపడతారా**



కోటపల్లి,అక్టోబర్4(ప్రజా జ్యోతి): కోటపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి కూతవేటు దూరంలో ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసుకుని మరీ బెల్టు షాపులను నడిపిస్తున్న దృశ్యం చూపరులందరకి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది సామాన్య ప్రజానికానికే కాకుండా మండల , జిల్లా స్థాయి అధికారులకు సైతం తెలుసు మరి ఈ విషయంలో ఎవ్వరు నోరు మెదపడం లేదు ఎందుకో మరి తమకు రావాల్సిన ముడుపులు అందుతున్నాయా లేక మాకెందుకుందుకులే అని నిర్లక్ష్యం వహిస్తున్నారా...? గత సంవత్సరం వరకు కోటపల్లి మండల కేంద్రంలో నది గ్రామంలో ఉండే అపుడప్పుడు కొన్ని జరగరాని సంఘటనలు జరిగినా ఎవరో ఒకరు వచ్చి ఏమైందమ్మా అని అడిగేవారు కానీ ఇప్పుడు ఏమున్నా ఏం జరిగినా గొంతు చించుకుని అరిచినా గ్రామంలో ఎవ్వరికీ వినపడనంత దూరంలో ఉంది ఎవరి సమయం ఎలా ఉంటుందో ఎవ్వరు చెప్పలేము ఆడపిల్లకు సొంత ఇంట్లోనే భద్రత కరువైన ఈరోజుల్లో మద్యం సేవించిన తర్వాత మనిషి ప్రవర్తనలో వచ్చే మార్పును ఎవ్వరు అంచనా వెయ్యలేరు అలాంటి జరగరాని సంఘటనలు జరగడానికి అత్యంత ఆస్కారం ఉన్న ప్రాంతంలో బాలికల భద్రత విషయంలో బెల్టు షాపులను మూసివేయించడంలో అధికారులు ఎందుకు ముందడుగు వేస్తలేరు జరగరాని సంఘటన ఏదైనా జరిగినాక నిర్ణయం తీసుకుంటారా....? ఓహో సంబంధిత వారి పిల్లలు ఈ హాస్టల్లో చదువుకోవడం లేదు కదా... అవునులే వాళ్ళ పిల్లలు ఎవరైనా ఉంటే అప్పుడు ముందస్తు జరిగే సంఘటనలపై తగు జాగ్రత్తలు తీసుకునే వారేమో. కేజీబీవిని అప్పుడో ఇప్పుడో అంటూ ఎవరో ఒకరు సందర్శిస్తూనే ఉంటారు కనీసం హాస్టల్ ను సందర్శించిన వారి కళ్ళకైనా కనిపించడం లేదా అని సామాన్య ప్రజలు ఎవ్వరికీ తోచిన విధంగా వాళ్లు మాట్లాడుకుంటున్నారు.

# బీ ఆర్ ఎస్ షాబాద్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు ఘనంగా

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ నాయకులు**





**షాబాద్, అక్టోబర్ 4(ప్రజా జ్యోతి)** ఇమ్రాన్ జన్మదిన వేడుకలు ఆదివారం షాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. షాబాద్ మండల్ మాజీ సర్పంచ్వెంకటేష్ యాదవ్, జెడల రాజేందర్ శ్రేయోభిలాషులు, అభిమానులు ఇమ్రాన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మతిన్ భాయ్, రామచందర్, ముక్రం ఖాన్, సత్యం, వెంకటయ్య, ముజీబ్ ఖాన్, ఖాన్, అన్వర్, మూవీస్ అస్లాం, ఇమ్రాన్ ఖాన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ కులగణన సాధన కోసం కాంగ్రెస్ సింహగర్జన సభ

**షాబాద్ నుంచి భారీ తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు**

**మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**గొల్లపల్లిలో మర్మరోగిన కాంగ్రెస్ ఓబీసీ సభ న**





**షాబాద్ మండల్ అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీ కులగణన సాధన కోసం శంషాబాద్ మండలం గొల్లపల్లి వద్ద నిర్వహించిన ఓబీసీ సింహగర్జన సభకు షాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సభకు బయలుదేరారు. ఓబీసీల జనాభా ఆధారంగా హక్కులు, సంక్షేమం, ప్రాతినిధ్యం వంటి అంశాలపై కులగణన అవసరమనే డిమాండ్‌తో ఈ సభ నిర్వహించారు. శంషాబాద్ గొల్లపల్లిలో జరిగిన ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాబాద్ మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లడం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. ఓబీసీ కులగణన ద్వారా జనాభా వివరాలు స్పష్టంగా లభించి, వాటి ఆధారంగా హక్కులు, అవకాశాలు కల్పించాలనే అంశాన్ని సభలో ప్రస్తావించారు. తెలంగాణ అసెంబ్లీ కూడా 2026 సెప్టెంబర్‌లో దీజ/ాదీజ వివరాల కోసం కులగణనలో ప్రత్యేక కాలమ్ కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో కావలి చంద్రశేఖర్, జనార్దన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చేవెళ్ల స్వామి, బండ మహేందర్ గౌడ్ ,శేఖర్, కుమ్మరి చెన్నయ్య, పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తరలి వెళ్లారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లోక సంస్కృతిక కార్యక్రమాలు

**అలరించిన భరతనాట్యం**



**ఉప్పల్,అక్టోబర్ 4, ప్రజాజ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో విజయవాడ నుండి విచ్చేసిన నాట్య గురువులు జ్యోసుల రామ చంద్ర మూర్తి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గోకుల నిలయ, గరుడ గమన, గంధము పూయరుగా, పలుకే బంగారమాయెనా, చక్కని తల్లికి, కృష్ణ శబ్దం, అదిగో అల్లదిగో, నమశ్శివాయతే, కళింగ అంర్తన తిల్లాన అంశాలను కళాకా రులూ కోమలి, మౌనిక, లాస్య, జోషిత, లక్ష్మి కౌసల్య, భార్గవి, దీపికా లక్ష్మి, నక్షత్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఉప్పల్ బొడ్రాయి పండగ అక్టోబర్ 24, 25, బొడ్రాయి ఉత్సవ కమిటీ సమావేశంలో నిర్ణయం



**ఉప్పల్,అక్టోబర్ 4, ప్రజా జ్యోతి :** ఉప్పల్ లో బొడ్రాయి పున ప్రతిష్ట చేసి 11 సంవత్సరాలు నుండి 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మరొకసారి బొడ్రాయి యొక్క పండుగను మళ్లీ ఒకసారి నిర్వ హించాలని ఆదివారం ఉప్పల్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశం లో పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, పలు కాలనీల పెద్దలు, ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పెద్దలు అందరి సలహాలు, సూచనలు పరిగణంలోకి తీసుకొని బొడ్రాయి పండుగను ఈ నెల 24,25 తేదీలో నిర్వహించాలని నిర్ణయించారు

# ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు

**- ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయ**

**- డా. మెతుకు ఆనంద్**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి సతీమణి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, వికారాబాద్ బీఆర్ఎస్ నాయకులు ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ప్రజలకు చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పిఎసిఎస్ అవకతవకలపై ఆధారాలతో మేము సిద్ధం

**మిషనరీ కోసం కాంట్రాక్టర్కు డబ్బు చెల్లించినా చెక్కులకు మీ సమాధానం**

**మిషనరీ డబ్బులు తీసుకున్న కాంట్రాక్టర్ ఎక్కడ**

**ఇచ్చిన చెక్కులు ఎక్కడివి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు**

**రాజకీయపరంగా ఏ సవాలు కైనా మేము సిద్ధం**

**యాలాల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** పి ఏ సి ఎస్ గోదాం రైస్ మిల్ మిషనరీ అవకతవకలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని దౌలాపూర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మండల పరిధిలో జరుగుతున్న రాజకీయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తికి ఎవరు నీతిగా నిజాయితీగా పనిచేస్తున్నారో తెలుసునన్నారు. దళిత బంధు విషయంలో మండల పరిధిలోని కొందరు ముఖ్య నాయకులు అవాక్కులు చవక్కులు పేలడం జరిగిందన్నారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత పక్షపాతిగా దళిత బంధు ఇచ్చిన ఘనత వారికే దక్కిందన్నారు. దళిత బంధు మంజూరు చేయడంలో తాను డబ్బులు తీసుకున్నానని అపవాదు మోపారన్నారు. తాను డబ్బులు తీసుకున్నట్లు సాక్షాలతో సహా బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. దళిత బంధు లబ్ధిదారునికి తుఫాన్ వాహనం కొనుగోలు కోసం తాను తన చేతిలో నుండి రెండు లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. తాను ఒకరికి సహాయం చేస్తే గుణమే కానీ ఒకరి దగ్గర చేయి చాచి అలవాటు తనకు లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో కొంతమంది నాయకులు తనకు, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కు డబ్బులు అందిస్తామని తెచ్చుకొని తమ సొంతవానికి వాడుకోవడం జరిగిందన్నారు. ఆ పాపపు సొమ్ము తాము తమకు ఇచ్చిన తీసుకునే వారిమి కాదన్నారు. మా పేర్లు చెప్పి డబ్బులు తీసుకున్న నాయకులకు వారి తాహత ఎంతో వారే అర్థం చేసుకోవాలన్నారు. ఆదివారం విజ్ఞతకే వదిలి వేస్తున్నామన్నారు. వినాయక చవితి రోజు చంద్రుని చూస్తే ఏ విధంగా అపవాదులు వస్తాయో ఆ విధంగా తమపై మోపిన నిందలను మంచి మనసుతో స్వీకరించి వారిని మనస్ఫూర్తిగా క్షమిస్తున్నామన్నారు. మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలలో ఉన్న ఇసుక ద్వారా ఆ గ్రామపంచాయతీకి ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు తద్వారా ఆ గ్రామపంచాయతీ నిధులతో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. అలాకాకుండా కొందరు నాయకులు పని కట్టుకొని మోరము ఇసుక అక్రమ రవాణాకు తెరతీయడంతో గ్రామపంచాయతీల ఎదుగుదలకు గొడ్డలిపెట్టుగా మారారన్నారు. అధికార పక్షం చేస్తున్న మంచి చెడులను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా ప్రజలు మాకు అందించారన్నారు. ఏ విషయాన్ని అయినా ప్రజల ముందుంచి బంచి చెడులను వారి ద్వారానే నిర్ణయించుకుంటామన్నారు. ప్రతిపక్షంగా మా పని మేము చేస్తూ ఉంటే కొందరు మాపైన అబాండాలు మోపడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. నేను ఎవరికి కూడా ఒక రూపాయి కూడా బాకీ లేనన్నారు. నిజాయితీగా బతకడమే తమస్థాయని దొంగ లెక్కలు చేయడం మీ స్థాయి అన్నారు. ఇన్ని సంవత్సరాలు ప్రజల మీద పడి దోచుకున్నది చాలు అన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. ప్రజలు మీకు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజల కొరకు మీరు పని చేయాలన్నారు. మనందరం ప్రజల కొరకు పని చేయాలిగాని అనవసరమైన రాద్ధాంతాలు చేయడం మానుకోవాలి అన్నారు. ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడం మా బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే కు ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నామన్నారు. వారు మాట్లాడరని మేము మాట్లాడామని చూడకుండా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. రాజేశ్వరి మేడం ఎంక్వయిరీ కోసం వచ్చి రికార్డును పూర్తి స్థాయిలో పరిశీలించి తప్పులను రాసి కలెక్టర్కు సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ వేస్తే దానిని తొక్కి పట్టి ఇప్పటివరకు సాగదీస్తూ పోతున్నారన్నారు. 6 మందికి ఇచ్చిన నోటీసుల వివరాలు తెలుసుకోవడం కోసం మళ్లీ ఎంక్వయిరీ కోసం మళ్లీ వస్తున్నారన్నారు. రిపోర్టు తీసుకున్న తర్వాత దాన్ని నేను పై అధికారులకు పంపించి నెల రోజుల్లో పూర్తిస్థాయి విచారణ జరిగే విధంగా చేస్తామన్నారు. రైతుల పైసలతో నిర్మితమైన గోదాం రైస్ మిల్ రైతులకు ఉపయోగపడకపోతే ఎందుకన్నారు. ఇప్పటికీ మూడు కిస్తులు రైతుల పైసల్ని కట్టడం జరిగిందన్నారు. మిషన్లకు పైసలు ఇవ్వలేదని చెప్తున్నా మాజీ చైర్మన్ మా వద్ద ఉన్న మిషనరీ ల కోసం అందించిన చెక్కులకు సంబంధించి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 రోజులు గడవగానే ఈ చెక్కులు రావడం జరిగిందన్నారు. మరి అవినీతి మా పాలన సమయంలో జరిగిందా లేక మీ పాడిన సమయంలో జరిగిందా గ్రహించాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ పదవి కోసం ఎవరు ఎవరు కాళ్లు మొక్కరో మీకు నాకు తెలుసు అన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు మాట్లాడుతూ... ఈ మధ్యకాలంనే మిషనరీకి సంబంధించి ఎంతవరకు వచ్చిందని మాజీ చైర్మన్ ను అడిగితే అడిగితే త్వరలో వచ్చేస్తాయని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి లాలూ ముదిరాజ్,అరవింద్ రెడ్డి , మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి , మంత్రి వెంకటయ్య దౌలాపూర్ శ్రీనివాస్ యాదవ్ అక్కంపల్లి రాములు అక్కంపల్లి ఉపసర్పంచ్ రవీందర్ పేర్కొంపల్లి సర్పంచ్ నర్సింలు రాసనం రాజు రెడ్డి కృష్ణ గణేష్, శరణభూపాల్ తదితరులు పాల్గొన్నారు.





# చిలుకనగర్ డివిజన్‌లో కలుషిత మంచినీరు, రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యర్థాల తొలగింపు మంచినీటి గేట్ వాల్వ్‌ల తక్షణ ఏర్పాటు

**చిలుకనగర్ బీజేపీ నాయకుల డిమాండ్**





**ఉప్పల్,అక్టోబర్ 4, ప్రజా జ్యోతి :** చిలుకనగర్‌లోని విజ్ఞాన్ స్కూల్ చౌరస్తా మరియు అనేక ప్రాంతాలలో మంచినీటి గేట్ వాల్వ్‌లు సరిగా లేకపోవడంతో, డ్రైనేజీ వ్యర్థాలు మురుగునీరు మంచినీటి పైప్‌లైన్లలో కలిసిపోతున్నాయి. ఈ కలుషిత నీటిని తాగి స్థానిక ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.దీనికితోడు, డ్రైనేజీ శుభ్రం చేసిన తర్వాత తీసిన వ్యర్థాలను రోడ్ల పక్కనే కుప్పలుగా వదిలేస్తున్నారు. వాటిని సరిగా తొలగించకపోవడం వల్ల వర్ష నీటితో కలిసి తీవ్రమైన నీటి కాలుష్యానికి దుర్గంధానికి కారణమవుతోంది.ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక జలమండలి మున్సిపల్ అధికారుల దృష్టికి అనేకమార్లు నేరుగా తీసుకెళ్లడమే కాకుండా, అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన కానీ, పరిష్కారం కానీ లభించలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడింది.జలమండలి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, మంచినీటి గేట్ వాల్వ్‌లను బాగుచేసి, రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజీ వ్యర్థాలను తొలగించి శుభ్రమైన తాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించని యెడల, చిలుకనగర్ బిజెపి (బీజేపీ) ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి ఉప్పల్ జలమండలి ఆఫీస్ ముందు భారీ ధర్నా ముట్టడి కార్యక్రమం చేపడతామని చిల్కానగర్ బిజెపి నాయకులు సంగి స్వామి యాదవ్ చిలుకానగర్ బాజీ ప్రధాన కార్యదర్శి హెచ్చరిస్తున్నారు.

# 23 రోజులుగా కొనసాగుతున్న రైతులు గ్రామస్తులు నిరాహార దీక్ష

**ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసిన సంకేపల్లి గూడ రేడియల్ రింగ్ రోడ్డు భూ బాధితులు గ్రామస్తులు**



**షాబాద్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** సంకేపల్లి గూడ రేడియల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులు, గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారం కోసం 23 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు తమకు జరుగుతున్న నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రైతులు, గ్రామస్తుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచ్ దర్శన్ జగదీశ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రేడియల్ రింగ్ రోడ్డు నిర్వాసితులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల కమిటీకి ఏకగ్రీవ ముద్ర

**చౌడాపూర్ మండల టి యు డబ్ల్యు జె హెచ్ 143 మండల కమిటీ అధ్యక్షులు రామస్వామి**

**మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి జోగు శ్రీనయ్య**







**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి), అక్టోబర్ 04:** వికారాబాద్ జిల్లా కమిటీ సూచనల మేరకు పరిగి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే--హెచ్ 143 చౌడాపూర్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిగి డివిజన్ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు,సీనియర్ యూనియన్ నాయకులు కే.శ్రీనివాస్,ఉపాధ్యక్షులు వి.శ్రీనివాస్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పండాల సురేష్,డివిజన్ కార్యదర్శి కోస్గి కుమార్ హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా కామారం రామస్వామి,ప్రధాన కార్యదర్శిగా కె.యశ్వంత్,ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి జోగు శ్రీనయ్య,కార్యదర్శులుగా పరిగి అశోక్, పుర్సంపల్లి కొత్త యాదయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.వెంకటేష్, కోశాధికారిగా సంటి చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నసీర్,బుచ్చయ్య,కోస్గి కుమార్, ఎం.కొండయ్య,శేఖర్,బ్యాగరి శ్రీను,కావాలి నవీన్,మొగిలిగిద్ద గిరి, హన్మంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కామారం రామస్వామి మాట్లాడుతూ.వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే మా కమిటీ ప్రధాన లక్ష్యం.జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తాం. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు.చౌడాపూర్ మండలంలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ,పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు పాత్రికేయులు,యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణ మహల్‌లో అట్టహాసంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం పసుమాములలోని స్వర్ణ మహల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా సాగాయి. ఈ జన్మదిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేసి, ఆయనకు స్వయంగా కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, జీఎస్ సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, అభిమానుల సందడి మధ్య స్వర్ణ మహల్‌లో పండుగ వాతావరణం నెలకొనగా, జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ముగిశాయి.

# బీయంఆర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ..**

**యాలాల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** యాలాల మండలంలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ యాదగిరి , రాజేందర్, రాములు, బాల్‌రాజ్, మహేందర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శంకర్, ఉప సర్పంచ్ రామప్ప,వార్డు మెంబర్ ఆర్.బల్లప్ప ఎల్లప్పతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## నిర్మాణం పూర్తైనా పంపిణీ లేదు.. ధారూర్

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై బీఆర్ఎస్ ఫైర్






**కేసీఆర్‌కు పేరు వస్తుందనే భయంతోనే ఇళ్ల పంపిణీ నిలిపివేత?**
**-- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**ధారూర్, అక్టోబర్ 4( ప్రజా జ్యోతి):** ధారూర్ పట్టణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదివారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే దాదాపు 90 శాతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం మిగిలిన పనులను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించాల్సి ఉండగా, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ ఇళ్లు వినియోగం లేక తాగుబోతులు, గంజాయి సేవించే వ్యక్తులకు అడ్డాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధారూర్‌లో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించే విషయంలో కాంగ్రెస్ నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ఇళ్ల పంపిణీని ఆలస్యం చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి, అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ మాజీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం





**మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**కామారెడ్డి** ఫ కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన విద్యార్థినికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సన్మానం చేశారు.రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టాంకరి రాజేందర్ కూతురు శ్రీజ కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...! కష్టపడి చదివి మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని పట్టుదల, కృషి అభినందనీయమని కొనియాడారు. సాధించిన ఈ గొప్ప విజయం పోసానిపేట్ గ్రామానికే కాకుండా మొత్తం కామారెడ్డి జిల్లాకే గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు పూర్తి చేసి, సమాజానికి ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో అయ్యప్ప సేవకు నూతన శక్తి

**చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఏర్పాటు.. సేవా, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు నిర్ణయం**



**బీర్కూర్ :** అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్--ఆలియాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని సుమారు 12 జిల్లాల నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరై ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో పాటు భక్తులను మరింత ఐక్యం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో శబరిమలలో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చించారు. అయ్యప్ప భక్తులకు నిరంతర సేవలు అందించేలా అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా భవిష్యత్తులో సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున చేపట్టాలని ప్రతినిధులు తీర్మానించారు.

**నూతన రాష్ట్ర కార్యవర్గం**

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా వెంకటేష్ గురుస్వామి (చింతల్), గౌరవ అధ్యక్షులుగా వేణుగోపాలరావు గురుస్వామి (జీడిమెట్ల), అధ్యక్షులుగా బొబ్బర్ల సురేష్ స్వామి (మేడ్చల్) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుత్త చంద్రశేఖర్ గురుస్వామి (ఖమ్మం), కోశాధికారిగా పృథ్వి స్వామి (హైదరాబాద్) బాధ్యతలు స్వీకరించారు.ఉపాధ్యక్షులుగా బుర్ల శ్రీనివాస్ (భద్రాద్రి కొత్తగూడెం), ఆకుల వెంకటేష్ (మేడ్చల్), కంచోజు సత్యనారాయణ (నిజామాబాద్), మంత నరేంద్ర చారి (సిద్దిపేట్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా అమరేంద్ర చారి (సంగారెడ్డి), వెల్ది నాగరాజు (వరంగల్), ప్రాంతీయ కార్యదర్శులుగా నరసింహారావు (ములుగు), పల్లె నిఖిల్ (నిజామాబాద్), నాల్ల నరసింహారావు (మహబూబాబాద్), మణిపుత్ర మహేష్ నియమితులయ్యారు. వాలంటరీ కమాండెంట్‌గా పోతురాజుల వెంకట్రావు (భద్రాద్రి కొత్తగూడెం), పి ఆర్ ఓ గా శేఖర్ స్వామి (భద్రాద్రి కొత్తగూడెం) బాధ్యతలు చేపట్టారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శంకర్ స్వామి, వంగరి గోపి, సోమిరెడ్డి, సాయం శ్రీనివాసరావు, నటరాజ్ స్వామి, శ్రీకాంత్ శర్మ, జుంజునూర్ బాబురావు, శ్రీనివాసరావు, శ్రీపతి నరసింహారావు, టీ . కృష్ణ, కంచనపల్లి నగేష్, కే. రవీందర్, రామ్ చందర్, నల్ల మాస రవికుమార్, కమ్మరి రాజు, ఇర్ప రాజు, కానూరి దేవిదాస్, సాయి స్వామి తదితరులు ఎన్నికయ్యారు.

**ఘనంగా పాల్గొన్న ప్రముఖులు**

సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్ర కోటేశ్వరరావు, పైలా ఆది మోహన్ రెడ్డి, కర్క సిద్దు, బ్యాల ఈశ్వరయ్య, అనంతరావు, బాలు లెంకల, వైకుంఠరావు, పిట్ట శ్రీహరి, చంటి గురుస్వామి, వాక చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. చిన్ముద్ర సేవా ట్రస్ట్ కుటుంబ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ట్రస్ట్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలను బలోపేతం చేయాలని సంకల్పించింది. సేవ, ధర్మం, ఆధ్యాత్మికతను ప్రధానంగా చేసుకుని అయ్యప్ప భక్తులకు మరింత విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో భక్తుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ శబరిమలతో పాటు తెలంగాణలోనూ వివిధ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో ఆకాంక్షించారు.

## కెప్టెన్ స్మిత్ మచ్చార్ ధైర్యానికి సెల్యూట్:- ఎంబి. కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** ఫ్లైదుబాయ్ ఎఫ్ జెడ్ 1073 విమానంలో చోటుచేసుకున్న తీవ్ర ఘటనలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిచ్చి విమానాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి మళ్లించిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ ధైర్యసాహసాలను అభినందించారు.ఈ సందర్భంగా ఎం బి.కృష్ణ యాదవ్ మాట్లాడుతూ తీవ్ర గాయాలతో ఉన్నప్పటికీ అసాధారణ ధైర్యం, సమయస్ఫూర్తితో వ్యవహరించి విమానంలోని ప్రయాణికులు,సిబ్బంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు భారతీయులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఆయన ధైర్యం, బాధ్యతాయుతమైన నిర్ణయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.తన ప్రాణాలను పణంగా పెట్టి వందలాది మంది ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిచ్చిన కెప్టెన్ మచ్చార్‌ను దేశం గర్వించదగ్గ వీరుడిగా ఎం బి.కృష్ణయాదవ్. అభివర్ణించారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి )** తిరుమలలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..119 మందిపై కేసులు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మి న్, జి నర్టటందర ఈ డ్రైవ్‌లో భాగంగా 119 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.101 ద్విచక్ర వాహనదారులు,04 ఆటోలు,14 కార్లు, 00 హెవీ వాహన దారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---88 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -22 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -09 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు,జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (28.09.2026 శ 03.10.2026) లో 115 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.06 మందికి జరిమానా, జైలు శిక్ష, 00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 109 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## కురుమ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా నూతన కురుమ యువ చైతన్య జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా చెట్కూరి రజినీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్, అంబల సాయి నిఖిల్, జీవియం విఠల్, ప్రధాన కార్యదర్శి చిన్న రవ్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల గంగాధర్, నార్ల మల్లేష్ , కోశాధికారి కందూరి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి అనిల్, కార్యదర్శి రెడ్డి మల్లేష్,చెట్కూరి ప్రణీత, సలహాదారులని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల హక్కుల కోసం పోరాడాలని విద్యా, ఉపాధి ,రాజకీయంగా ఎదగాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలతో పనిచేయాలని వారి వారసత్వాని కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కుర్మా, కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురుమ వ్యవస్థాపకులు చెట్టె భాస్కర్, గంగాధర్, గర్గుల బాబు, ధరణి శ్రీను, కొండ మధు కురుమ సభ్యులు పాల్గొన్నారు.

## కవల శిశువుల వైద్యానికి రూ.45,400 ఆర్థిక సాయం

**బీద కుటుంబానికి అండగా నిలిచిన సమాజ సేవకుడు సీతలే రమేష్**

**బీర్కూర్** : వర్ని మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన తిప్పరాం ఆనంద్ గౌడ్ కవల పిల్లలు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు, సేవా కార్యక్రమాల్లో ముందుండే సీతలే రమేష్ స్పందించి ఆర్థిక సహాయం అందించారు. జలాల్పూర్ గ్రామానికి చెందిన స్నేహితులు సీతలే రమేష్‌కు విషయం తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు. తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం తెలియజేసి దాతల నుంచి నిధులు సేకరించారు.